GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు

సోమవారం 7-04-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# జగదానంద కారకా..
# జయ జానకీ ప్రాణ నాయకా..

జగదానంద కారకుడు, జగదభిరాముడు, భక్తకోటి తీరొక్క పేరుతో పిలుచుకునే భద్రాద్రి రాములోరి కల్యాణ వేడుక ఆదివారం భద్రాచలం లో కనుల పండువగా సాగింది. అభిజిత్ లగ్నంలో రాముడు, జగన్మాత సీతమ్మ మెడలో మాంగళ్యధారణ చేశారు. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేవదేవుడి కల్యాణవైభోగాన్ని కనులారా వీక్షించిన భక్తజనం పులకించారు.



- భద్రాచలంలో వైభవోపేతంగా సీతారాముల కల్యాణం
- సీతారాముల కళ్యాణ మహోత్సవం చూసి తరించిన భక్తజనం..
- ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు.
- రామ నామ స్మరణలతో మారుమోగిన భద్రాద్రి..

2లో



## సామాన్యుడి ఇంటికి ముఖ్యమంత్రి

### సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన రేవంత్ రెడ్డి



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణమునకు ప్రభుత్వ తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేయడానికి తన కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. తొలుత సారపాక లోని ఐటిసి పాఠశాల గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన హెలిపాడ్ దగ్గర హెలికాప్టర్ ద్వారా వచ్చి శ్రీ సీతారామచంద్రస్వామి

2లో

## అంతా రామమయం..

### శ్రీసీతారాముల కల్యాణాన్ని వీక్షించిన భక్తజనం

### కిక్కిరిసిన భద్రాచల పుణ్యక్షేత్రం హాజరైన పలువురు ప్రముఖులు




2లో

# జగదానంద కారకా.. జయ జానకీ ప్రాణ నాయకా..





లోక కల్యాణంగా భావించే శ్రీ సీతారాముల కల్యాణం భద్రాచలంలో అంగరంగ వైభవంగా సాగింది. తెల్లవారుజామున 2 గంటలకు ఆలయాన్ని తెరిచి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం తిరువారాధన, ఉదయం 4 నుంచి 5 గంటల వరకు మూలవర్లకు అభిషేకం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ధ్రువమూర్తుల కళ్యాణం నిర్వహించారు. ఈ క్రతువు ముగిసిన తర్వాత కళ్యాణ మూర్తులకు అలంకరణ చేసి మిథిలా మండపానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. మిథిలా మైదానంలో కిక్కిరిసిన భక్తజన సందోహం మధ్య ఉదయం 10:30 గంటలకు వేదమంత్రోచ్చారణల నడుమ కల్యాణ ఘట్టం ప్రారంభమైంది. మొదట మేళతాళాలు, భక్తుల జయజయద్వానాల మధ్య కల్యాణమూర్తులను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం స్వామివారికి ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కల్యాణ క్రతువులో తిరుకల్యాణానికి సంకల్పం పలికి సర్వవిఘ్నాన శాంతికి విశ్వక్సేన ఆరాధన నిర్వహించారు. ఆ తర్వాత కల్యాణానికి ఉపయోగించే సామాగ్రికి సంప్రోక్షణ తర్వాత రక్షా బంధనం నిర్వహించి యోక్త్రధారణ చేశారు. 12 దర్భలతో ప్రత్యేకంగా అల్లిన తాడును సీతమ్మవారి నడుముకు అలంకరించారు. యోక్త్రధారణ చేయడం ద్వారా గర్భస్త దోషాలు తొలుగుతాయని చెబుతారు. సీతారాములకు రక్షాబంధనం కట్టి స్వామి గృహస్త ధర్మం కోసం యజ్ఞోప వితరణ చేసి, కన్యావరుణ నిర్వహించి తాంబూలాది సత్కారాలు అందించారు. శ్రీరాముడికి సీతమ్మ తగిన వధువని పెద్దలు నిర్ణయించి ఇరువంశాల గోత్రాలు పఠించారు. స్వామివారి పాదప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. భక్త రామదాసు సమర్పించిన పచ్చల హారం సహా పలు అభరణాలను స్వామి, అమ్మవారికి అలంకరించారు.కల్యాణ వైభవాన్ని చాటిచెప్పేలా చూర్ణికను పఠించిన అనంతరం వేద మంత్రోచ్చరణాలు మారుమోగుతుండగా జిలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. జగత్ కల్యాణ శుభ సన్నివేశాన్ని కనులారా వీక్షించి భక్తులు తన్మయత్వం పొందారు. లోకమంతా వేయికళ్లతో ఎదురుచూసిన సీతమ్మవారి మెడలో శ్రీరామచంద్రుడు మాంగళ్యధారణ చేశారు. జగదభిరాముడు మూడుముళ్లు వేసిన క్షణాన ముల్లోకాలు మురిశాయి. లక్షలాది సంఖ్యలో తరలివచ్చిన భక్తుల రామనామస్మరణ మధ్య ఆ జగదభిరాముడు జానకమ్మను మనువాడాడు.రాముడు దోసిట తలంబ్రాలు నీలపురాసులుగా జానకి దోసిట తలంబ్రాలు మనిమాణిక్యాలై సాక్ష్యాత్కరించిన వేళ మిథిలా మైదానం భక్తి పారవశ్యంలో ఓలలాడింది. శ్రీరామనవమి సందర్భంగా కల్యాణ కాంతులతో కళకళలాడిన పురుషోత్తముడికి సోమవారం పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం జరగనుంది.మిథిలా స్టేడియానికి చేరుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు, స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉప ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, దేవాదాయశాఖ. మంత్రి శ్రీమతి కొండా సురేఖ, రాష్ట్ర రెవెన్యూ గృహ, సమాచార శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ, జౌళి సహకార శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి, మధ్య ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరహరి, నల్గొండ, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాచలం, పినపాక, సత్తుపల్లి, వైరా, ఇల్లందు, కొత్తగూడెం శాసనసభ్యులు. దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ లు ముందు గా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలు మేళతాళాలతో స్వాగతం పలికారు.స్వామి వారి కళ్యాణ వేడుకలకు తెలంగాణహై కోర్ట్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద, ఎపి హై కోర్టు జడ్జి కృష్ణ మోహన్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల జడ్జీలు రాజ గోపాల్, వసంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉదయం 5 గంటలకు సెక్టార్ కు చేరుకుని సెక్టార్ లో ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడిమి దృష్ట్యా భక్తులు ఇబ్బందులు. పడకుండా మిథిలా స్టేడియం చల్లదనంగా ఉండేవిధంగా మిస్ట్ ఫాగ్ ఏర్పాటు చేశారు. ఎస్పీ రోహిత్ రాజు నేతృతంలో పోలీస్ యంత్రాంగం పట్టిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేసింది.





## సామాన్యుడి ఇంటికి ముఖ్యమంత్రి

వారి దర్శనం చేసుకొని మిథిలా స్టేడియంలో స్వామి వారి కళ్యాణాన్ని తిలకించిన అనంతరం సారపాక లోని ముత్యాలమ్మ పేటలోని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం లబ్ధిదారుడైన బూరం శ్రీనివాసరావు గృహములో రేషన్ షాపు ద్వారా సరఫరా చేసిన సన్న బియ్యంతో వండిన భోజనం చేసేందుకు బూరం శ్రీనివాసరావు ఇంటికి చేరుకున్నముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి తానే స్వయంగా కాళ్ళుకడుక్కోని ఇంటి లోపలికి వెళ్లి సాధారణ మనిషిలా గచ్చు పైనే కూర్చొని బూరం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసారు . బూరం శ్రీనివాసరావు కుటుంభ సభ్యులు తయారుచేసిన వంటకాలను ముఖ్యమంత్రి స్వయంగా వడ్డించుకున్నారు . ఈ కార్యక్రమంలో ముఖ్య మంత్రి తో పాటు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార,పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ, చేనేత, జౌలి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు తో కలిసి ప్రభుత్వం అందించిన సన్న బియ్యంతో భోజనం ఆరగించారు. అనంతరం బూరం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి ఫోటో దిగారు . పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఘనంగా వీడ్కోలు పలకడంతో బిపిఎల్ హెలిప్యాడ్ గ్రౌండ్ నుండి హెలి క్యాప్టర్ ద్వారా హైదరాబాదుకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఇతర శాఖల అధికారులు పోలీస్ సిబ్బంది ఇంటిలిజెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతా రామమయం..

భద్రాచలంలో ఆదివారం జరిగిన శ్రీసీతారామచంద్రస్వామి కల్యా ణాన్ని కనులారా వీక్షించేందుకు వేలాదిగా భక్తులు హాజరయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు శుక్రవారం సాయంత్రమే చేరుకున్నారు. శనివారం తెల్లవారుజామునే పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి మిథిలా స్టేడియంలో జరిగిన కల్యాణోత్సవాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. కాగా కల్యాణానికి హాజరైన ప్రముఖులలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, దేవాదాయశాఖ. మంత్రి శ్రీమతి కొండా సురేఖ, రాష్ట్ర రెవెన్యూ గృహ, సమాచార శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ, జౌళి సహకార శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి, మధ్య ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరహరి, నల్గొండ, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాచలం, పినపాక, సత్తుపల్లి, వైరా, ఇల్లందు, కొత్తగూడెం శాసనసభ్యులు.తెల్లం వెంకటరావు ,పాయం వెంకటేశ్వర్లు ,కోరం కనకయ్య ,మాలోత్ రాందాస్ ,కూనంనేని సాంబశివరావు , దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ ,తెలంగాణహై కోర్ట్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద, ఎపి హై కోర్టు జడ్జి కృష్ణ మోహన్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల జడ్జీలు రాజ గోపాల్, వసంత్ పాటిల్ తదితరులు ఉన్నారు.



## యాపలపాయ తండా లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభం...

**చందంపేట టౌన్ ఏప్రిల్ 06 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకంగా అమలు అవుతున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఆదేశాలమేరకు చందంపేట మండలం యాపలపాయ తండా గ్రామపంచాయతీలో ప్రారంభించిన యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజవర్గ ఉపాధ్యక్షుడు కేతావత్ రమేష్ నాయక్ మరియు రేషన్ డీలర్ల తో కలిసి సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ విక్రమ్, జిల్లా ఆదివాసి అధ్యక్షులు కేతావత్ నాగేశ్వరావు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ మాకట్ లాల్, మాజీ సర్పంచ్ సోమని నాయక్, పూజారి రఘు భగత్, చిన్న బావోజి, కార్భారీ కాలు నాయక్, రేషన్ డీలర్( 8 )నెంబర్ భాషా నాయక్, లకపాతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాపనాయక్, యువ నాయకులు రఘునాయక్, చినాలి, మంగత్తి నాయక్, చిన్న, శివ ప్రజాప్రతినిధులు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు నాణ్యమైన సన్నబియ్యం అందించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఈ మెరుగైన సన్న బియ్యం పథకం అభినందనీయం అని తెలంగాణ ముఖ్యమంత్రి పేద ప్రజల మనిషి ఎనుముల రేవంత్ రెడ్డికి దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ కియాపాలపాయ తండ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు..

## ఘనంగా రాములోరి కల్యాణం

- సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి

**నారాయణపేట, క్రైమ్ మిర్రర్:** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లాలోని పలు గ్రామాల్లో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి... ఫౌండేషన్ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్థులతో కలిసి పాల్గొని సీతారాములను దర్శించుకున్నారు. ఇందులో భాగంగా కోయిలకొండ మండలం కోత్లాబాద్ గ్రామంలో, అప్పిరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ నిర్మలానంద గౌనోళ్ల రాంరెడ్డి రాజయోగి అచలగురు ఆశ్రమం,సీతారాముల దేవాలయంలో, అప్పిరెడ్డిపల్లి దేవునిగుట్ట దేవాలయ ప్రాంగణంలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో రాజ్ కుమార్ రెడ్డి పాల్గొని సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, శివరాజ్, ఎం.సంతోష్, అశోక్, వెంకటరావు, నాగురావు, శ్రీనివాస్, ఆయా దేవాలయాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# కమనీయ కళ్యాణం... గుండాల రామ మందిరంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు








- శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా మొదలయ్యాయి

**గుండాల క్రైమ్ మిర్రర్:ఐయాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని శ్రీరాములవారి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం నాడు ఘనంగా జరిగాయి వేడుకల సందర్భంగా భక్తులు భారీగా ఆలయానికి తరలివచ్చారు భక్తుల రాకతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి వేడుకల కోసం ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దారు స్వాగత తోరణాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు సీతారాముల కళ్యాణం కోసం ఉత్సాహ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలు ఎంత తీసుకువచ్చారు ఉదయం తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో భాజా భజంత్రీలు భజనల నడుమ వీధి వీధి తిరుగుతూ స్వామివారిని ఊరేగింపుగా తీసుకువచ్చారు అనంతరం ఆలయానికి చేరుకొని ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణాల మధ్య ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యాణం ఘనంగా అంగరంగ వైభవంగా జరిగింది. మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో గ్రామ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణం ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు రమేష్ శర్మ కాటూరి వేణు అనిల్ శ్రీరామాలయ కమిటీ సభ్యులు దీటీ గణేష్,దీటి నాగరాజు, దీటి వెంకటేష్, దీటి మహేష్, దీటి భాస్కర్, దీటీ కిరణ్, దీటి వెంకట్ నర్సు, దీటి సుబ్రహ్మణ్యం, దీటి మణి, దీటి వెంకటకృష్ణ, సూదగాని రామచంద్రయ్య, సూదగాని సత్యనారాయణ, చిందం ప్రకాష్, కుంచాల అంజిరెడ్డి, ఆవుల సురేందర్, మాదరబోయిన శీను,వెంపటి సురేష్,దొర్నం నరేష్,ఆవుల సాయితేజ,సంపత్, మణిరామ్, అబినాష్,మోహన్,రవితేజ,సూదగాని యాదగిరి రామాలయ కమిటీ సభ్యులు, నాయకులు యువకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం...

- కోదండ రామాలయాన్ని సందర్శించి, స్వామి వారిని దర్శించుకున్న దేవరకొండ ఎమ్మెల్యే...
- ఎమ్మెల్యే కు ఆలయ కమిటీ, అర్చకులు సంప్రదాయబద్ధంగా, మర్యాదలతో ఘన స్వాగతం..
- శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించిన కోదండ రామాలయం ఆలయ కమిటీ....



**దేవరకొండ టౌన్ ఏప్రిల్ 06 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు దేవరకొండ పట్టణంలోని కోదండ రామాయణంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, స్వామి వారిని దర్శించుకుని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పూర్ణకుంభంతో, వేద మంత్రోచ్చారణల నడుమ ఎమ్మెల్యే కి సత్కారం జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. శ్రీరాముడి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలన్నారు. రాముని ధర్మపరాయణత, నిజాయితీ, ప్రజల పట్ల ప్రేమ భక్తులు జీవితంలో అనుసరించాల్సిన అంశాలన్నారు. అలాంటి మహనీయుని కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమన్నారు. సీతారాముల కల్యాణం కార్యక్రమం వైభవంగా సాగింది. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. రామానుజాచార్యుల సాంప్రదాయం ప్రకారం, వేద మంత్రాల నడుమ సీతారాముల కల్యాణం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను వీక్షించారు. భక్తులు ఆనందంగా, శ్రద్ధగా కళ్యాణం తిలకించి ఆధ్యాత్మికతను ఆస్వాదించారు. కళ్యాణానంతరం పూజలు, తీర్థ ప్రసాదాల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,శిరందాస్ కృష్ణయ్య, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,మాజీ ఎంపీపీ జాని యాదవ్, మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,స్థానిక ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కల్తీ మద్యం గుట్టు రట్టు

- తయారీ దారుల అరెస్ట్.
- పోలీసులకు చిక్కిన ఐదుగురు.
- పరారీలో మరో ఇద్దరు.
- స్పిరిట్, కల్తీ మద్యం స్వాధీనం.
- కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో :**నల్గొండ జిల్లాలో కలకలం సృష్టించిన కల్తీ మద్యం తయారీ కేసులో నల్గొండ పోలీసులు ఆదివారం ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వీరి నుండి 600 లీటర్ల స్పిరిట్, 600 లీటర్ల కల్తీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయగా, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఈ కేసులో నిందితులైన ఐదుగురు చండూరు మండల కేంద్రానికి చెందిన వారు కాగా, ప్రధాన నిందితుడు బెంగళూరు, మరో నిందితుడు కనగల్ మండలం జి. ఎడవెల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. నిందితుల్లో ఎర్రజెల్ల రమేష్, శ్రీనివాస్ గౌడ్, మహ్మద్ జానీ పాషా, దోమలపల్లి యాదగిరి, బొమ్మరబోయిన భార్గవ్, సాయం ఉపేంద్ర, జాల వెంకటేష్ ఉన్నారు. కాగా ఈ నెల 6 వ తేదీన నాంపల్లి మండలంలో కల్తీ మద్యం తయారీ ఘటన వెలుగు చూడగానే దేవరకొండ ఏఎస్పీ మౌనిక ఆధ్వర్యంలో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ చెప్పారు.

**సిబ్బందిని అభినందించిన ఎస్పీ...**

కల్తీ మద్యం నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఏఎస్పీ మౌనిక, టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్, ఎస్సై లు మహేందర్, శివప్రసాద్, నాంపల్లి సీఐ రాజు, ఎస్సై శోభన్ బాబు లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# ఘనంగా రాములవారి కళ్యాణ మహోత్సవం



**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ప్రసిద్ధ శ్రీ కల్యాణ రామచంద్రస్వామి దేవాలయంలో ఆదివారం సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ మహోత్సవం సంప్రదాయబద్ధంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. ఉత్సవాల్లో భాగంగా ముందుగా గ్రామ వీధుల్లో శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాల పల్లకీ నిర్వహించారు. భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపంలో కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. వేసవి తీవ్రత దృష్ట్యా భక్తుల క్షేమాన్ని పరిగణలోకి తీసుకుని మంచినీరు, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ, మహిళా భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మహోత్సవంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు మద్దుల బాల్రెడ్డి, వంశపారంపర్య ధర్మకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు, పలు ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక చైతన్యాన్ని పంచిన ఈ కళ్యాణ మహోత్సవం, గుమ్మడిదల గ్రామాన్ని శోభాయమానంగా మార్చింది.

# సకల గునాబి రాముడు శ్రీ రామచంద్రుడు

- కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (క్రైమ్ మిర్రర్) :** పితృ వాక్య పరిపాలనలో, ధర్మ సంరక్షణలో సకల గునాబీ రాముడు శ్రీ రామచంద్రుడు అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి అల్లాపూర్, పి ఆర్ నగర్, మోతీ నగర్ లో భరత్ నగర్ లో, మూసాపేట, ఫతేనగర్, జింకలవాడ, దీన్ దయాల్ నగర్, బాలనగర్, బేగంపేట పలు దేవాలయాల లో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీతారాముల అన్యోన్యమైన దాంపత్యం, లక్ష్మణుని నిస్వార్థమైన సహకారం, భరతుని నిష్కళంకమైన ప్రేమ, హనుమంతుని అచంచలమైన భక్తి, దశరథరాముల మధ్య కనిపించే తండ్రీకుమారుల ప్రేమ మనందరికీ ఆదర్శం అని అన్నారు. ఆ దివ్యమైన బంధాలు ప్రజల జీ వి త ం ల ో న ా ప్రతిఫలించాలని ఆకాంక్షిస్తూ, శ్రీరాముని ఆశీస్సులు ప్రజల కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎల్లకొండ సాయిబాబా దేవాలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం...!

- రాములోరి కళ్యాణం నా ఆధీనంలో జరగడం గొప్ప వరంగా భావిస్తున్న ...!
- దేవాలయ ట్రస్ట్ అధ్యక్షులు.. గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుగారి వెంకటరెడ్డి..!

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఎల్లకొండ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ఆవరణలో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ పులికుంటగుట్ట వద్దగల సాయిబాబా దేవాలయ ఆవరణలో ట్రస్ట్ అధ్యక్షులు,గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుగారి వెంకట్ రెడ్డి శ్రీ సీతారాముల కళ్యాణానికి చలువ పందిరి వేసి,మేళతాళాలు,వేదమంత్రాలు,భక్తుల శ్రీరామ నామ స్మరణాల నడుమ శ్రీ సీతారాములవారిని పట్టు వస్త్రాలతో అలంకరించి వేద పండితులతో కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ సీతారాముల కల్యాణాన్ని వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు,వివిధ నాయకులు హాజరై కల్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా దేవాలయ ట్రస్ట్ అధ్యక్షులు గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుగారి వెంకటరెడ్డి మాట్లాడుతూ శ్రీ సీతారాముల వారి కళ్యాణం నా అధీనంలో జరగడం గొప్ప వరంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ట్రస్ట్ అధ్యక్షులు భక్తులకు తీర్థ, అన్నదాన ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆర్మీకి ఎంపికైన యువకులను సన్మానించిన రాజ్ కుమార్ రెడ్డి

**నారాయణపేట, క్రైమ్ మిర్రర్:** ఇండియన్ ఆర్మీ, నేవి, టెరిటోరియల్ విభాగాలకు నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలానికి చెందిన పలువురు యువకులు ఎంపికయ్యారు. మండలానికి చెందిన టి.ఆనంద్, బి.రవికుమార్, వివేక్, ఊషప్ప, అనిల్ కుమార్, టి.శ్రీకాంత్, చింటు నాయక్, శ్రీకాంత్, కుమార్ గౌడ్, ఉషనప్ప, శివ, సిద్ధూ, యోగేష్, పవన్ కుమార్, రఘువర్ధన్ లు ఎంపికయ్యారు. విషయాన్ని తెలుసుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఇండియన్ ఆర్మీ తదితర విభాగాలకు దామరగిద్ద మండలానికి చెందిన యువకులను ఆదివారం నారాయణపేటలో సన్మానించారు. దామరగిద్ద మండలానికి చెందిన యువకులు ఎంపిక కావడం సంతోషకరమని అన్నారు. అంతకుముందు ఆర్మీ తదితర విభాగాలకు ఎంపికైన యువకులను రాజ్ కుమార్ రెడ్డి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, రుద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, శివరాజ్, ఎం.సంతోష్, అశోక్, వెంకటరావు, నాగురావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రైలు పట్టాల పైన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు రైల్వేపోలీసులు తెలిపారు. ఆదివారం ఉదయం వికారాబాద్ గోధుమ గూడ రైల్వే స్టేషన్ల మధ్యలో గంగారం సమీపంలో ఓవ్యక్తి మృతి చెందినట్లు సమాచారం అందడంతో ఘటనాస్థలానికి రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి ఒంటిపై క్రీమ్ కలర్ టీ షర్టు, నీలం రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతుడి వయసు అంజాధ (35) సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. మృతదేహాన్ని వికారాబాద్ మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేపట్టినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ఎవరైనా మృతదేహాన్ని గుర్తిస్తే 8466938351, 9989355134 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

## ఘనంగా బీజెపి ఆవిర్భావ దినోత్సవం



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం నూతనకల్ మండల కేంద్రంలో భాజపా శ్రేణులు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల భాజపా పార్టీ అధ్యక్షులు బోలక కొమరయ్య పార్టీ జెండాను ఎగురవేశారు స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా భాజపా తుంగతుర్తి నియోజకవర్గం భాజపా కన్వీనర్ కాప రవి కుమార్,మండల పార్టీ అధ్యక్షులు కొమరయ్య మాట్లాడుతూ నేడు ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిందని మోడీ నాయకత్వంలో మూడోసారి అధికారం రావడం ఖాయమని అన్నారు.తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిజెపి అధికారం లోకి రావడం ఖాయమని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ఎక్కువ సీట్లు గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ మద్ది సంజీవరెడ్డి,మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మండల కార్యకర్తలు మారగాని ముత్తయ్య బత్తిని లక్ష్మయ్య దశరథ వీరబాబు లాల్ గుగులోతు తులసి కొత్తపల్లి అనంతరెడ్డి దేవిరెడ్డి వెంకట్ రెడ్డి బద్దం వెంకటరెడ్డి జక్కుల ఉప్పలయ్య సోమల భవాని శంకర్ పాల్వాయి వెంకట మల్లి తదితరులు పాల్గొన్నారు.

## లోకానికి ఆదర్శప్రాయుడు, ఏకపత్నివ్రతుడు శ్రీరామచంద్రుడు

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (క్రైమ్ మిర్రర్) :** కపత్నివ్రతుడు, లోకానికి ఆదర్శప్రాయుడు శ్రీరామచంద్రుడు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం శ్రీ రామ నవమి సందర్భంగా కూకట్ పల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ లోని సంగీత్ నగర్, హనుమాన్ నగర్, ప్రగతినగర్, ఆస్బెస్టాస్ కాలనీ, పాపిరెడ్డి నగర్, పాపారాయుడు నగర్ ల లోని మందిరాలలో నిర్వహించిన శ్రీ సీత రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని రాష్ట్ర ప్రజలందరికీ కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్ర రెడ్డి, శివకుమార్, మాచర్ల విష్ణు, రఘు గౌడ్, ఆంజనేయులు, కన్నారావు, గణేష్, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాముడి జీవితం అందరికి ఆదర్శనీయమని, రాముని సుగుణాలు, అచరణీయం, అనుసరణీయం

- సకల గుణాభిరాముడు, పితృవాక్య పరిపాలకుడు, మనందరికీ ఆదర్శప్రాయుడు ఆ శ్రీరామచంద్రుడు
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (క్రైమ్ మిర్రర్) :** శ్రీరామనవమి పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కేంద్ర మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోట నీలిమ, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం సీతారాముల కళ్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భారతీయ కుటుంబ వ్యవస్థకు ప్రతిబింబంగా, పితృవాక్య పరిపాలకుడిగా, సత్యవాక్య పరిపాలితుడిగా, ఏకపత్నీవ్రతుడిగా, ఆదర్శ పాలకుడిగా శ్రీ రాముని జీవితం స్ఫూర్తిని పంచుతుంది. జీవితకాలంలో ఎదురయ్యే అనేక ఆటుపోట్లను తట్టుకుంటూ సుఖదుఃఖాల అనుభూతులను పొందుతూ ఒక ఆదర్శమయ జీవనాన్ని ఎలా కొనసాగించాలో శ్రీ రామకథ మనకు తెలియజేస్తుంది అని అన్నారు. యువతకు ఇదే ప్రేరణ, ఆదర్శం కావాలని ఆకాంక్షిస్తు, శ్రీరామ నవమి ప్రజలందరి జీవితాలలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను నింపాలని, సకల జన లోక సంరక్షణమే శ్రీరామ నవమి పండుగ పరమార్థం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ రఫియా బేగం, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, మాజీ కార్పొరేటర్ నరేంద్ర ఆచార్య, కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ అరుణ్ గౌడ్, పవన్, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, ప్రసన్న కుమార్, శంకర్ నాయక్, గజానంద్ శేఖర్, మహేందర్, భరత్, రాము గౌడ్, ప్రవీణ్, రవి, సంధ్య, కౌసల్య, రేణుక, రేష్మ, కల్పన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి టైల్స్ యూనియన్

- తోటి మిత్రులకు ఆర్థికంగా చేయూతనివ్వడం అభినందనీయం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 06 (క్రైమ్ మిర్రర్) :** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టైల్స్ యూనియన్ ఆపదలో ఉన్న వారిని ఆర్థికంగా చేయూతనియడం అభినందనీయమని స్థానిక ప్రజలు అంటున్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ మగ్గం నగర్ లో నివాసం ఉండే శ్రీరాములు పుత్రుడు కి అనారోగ్య కారణంగా బాధపడుతున్నారని శ్రీ లక్ష్మీనరసింహస్వామి టైల్స్ యూనియన్ సభ్యులు తెలుసుకొని శ్రీరాములు నివాసానికి వెళ్లి వారిని పలకరించి మీకు ఏ ఆపద వచ్చిన యూనియన్ తరఫున ముందుంటామని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు. యూనియన్ సభ్యులు తమకు అండగా ఉన్నందుకు శ్రీరాములు ఆనందం వ్యక్తపరిచారు. మన యూనియన్ సభ్యులు ఎవరికి ఏ ఆపద ఉన్న ఇలాగే ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి టైల్స్ యూనియన్ సభ్యులు పి రవి, రాము, సైదులు, లింగం, వీరస్వామి, బిక్షపతి, అరుణ్, నరసింహ, సతీష్, సిద్ధు, ఎస్ నరసింహ, కే సిద్ధులు, పుల్లయ్య, వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (క్రైమ్ మిర్రర్) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు షేర్ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో హర్షవర్ధన్ రెడ్డి నివాసానికి వెళ్లి పూల బొకే అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, ఓబీసీ చైర్మన్ తూము వినయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదగిరి, ఏఎంసి మెంబర్ రాజేందర్, రేష్మ,, బోయిన్పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్, రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు నరసింహ చారి, నరసింహ, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, గిరి నాయుడు, శ్రీధర్ చారి, మామూలుద్దీన్, మరియు ముఖ్య నాయకులు పాల్గొని జిల్లా అధ్యక్షులు కి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- మండల అధ్యక్షుడు రామ్ శెట్టి మనోజ్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు
- జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న కమలం శ్రేణులు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ%శీ% పురస్కరించుకొని మహాదేవపూర్ బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ గారి అధ్యక్షతన బీజేపీ గద్దె వద్ద భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించినా అనంతరం మహాదేవపూర్ ప్రతీ బూతులలో కూడా బీజేపీ జెండాను ఆవిష్కరించడం జరిగింది,అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 06 తేదీన ఆవిర్భవించి నేటితో 45 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, 2 ఎంపీ సిట్ల తో మొదలయినా బీజేపీ నేడు దేశం లో వరుసగా 3 వ సారి అధికారం లో ఉందని, అలాగే ప్రపంచ దేశాలు అన్ని ఈ రోజు భారతదేశం వైపు చూస్తున్నాయని దానికి కారణం మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ అని అన్నారు, రామ మందిర నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దు, త్రిబుల్ తలాక్, అలాగే మొన్న పార్లమెంట్ లో వాక్ఫ బోర్డు లో సవరణలు కావచ్చు ఇలా చెప్పుకుంటూ పోతే బీజేపీ సాధించిన చరితాత్మక విజయాలు ఎన్నో ఉన్నాయని, రానున్న రోజులలో బీజేపీ తెలంగాణాలో కూడా అధికారంలోకి వస్తుందని, బీర్ఎస్ కాంగ్రెస్ రెండు పార్టీలు ఉచ్చిత పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా



మారుస్తున్నాయని, తెలంగాణాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అధిక మొత్తంలో సిట్లను కైవసం చేసుకొని సత్తా చాటుతుందని, అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీధర్, బీజేపీ నాయకులు, కన్నెబోయిన ఐలయ్య, ఆడుప లక్ష్మీనారాయణ, సాగర్ల రవీందర్, పూర్ణచేందర్,నాగుల సాయి, రాకేష్, రాజు, రాంకీ,సాయి, సంపత్, సంతోష్, హస్సి, చింటూ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు,

# కమనీయంగా.... రమణీయంగా సీతారాముని కళ్యాణం

- లక్ష్మీదేవిగూడెం గ్రామంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు
- మిర్యాలగూడ నియోజకవర్గం వాడవాడలా సీతారాముని కళ్యాణం


**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మిర్యాలగూడ: మిర్యాలగూడ నియోజకవర్గంతో పాటు పరిధిలోని పలుగ్రామాలలో ప్రత్యేక పందిరిలతో అలంకరించి సీతారాముని కళ్యాణం వైభవంగా జరిపారు. పురోహితులు ఆధ్వర్యంలో రామునికి ఒడుగు ధరించి వేదమంత్రాలు నడుమ సీతారాముని కళ్యాణం కమనీయంగా.... రమణీయంగా నిర్వహించారు. సీతారాముని పందిర్ల వద్ద యువత జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. జిల్లా కేంద్రాలతో పాటు వాడవాడలా ప్రజా ప్రతినిధులు సీతారామునికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రములు సమర్పించారు. కళ్యాణం అనంతరం బెల్లం మిర్యాలతో తయారు చేసిన ద్రవాన్ని భక్తులు స్వీకరించారు. సీతారాముని కళ్యాణం ముగిసిన తదనంతరం డిజె సౌండ్ లతో మహిళల కోలాట ప్రదర్శనలతో శోభయాత్ర ఘనంగా చేపట్టారు. ఆదివారం తెల్లవారుజామున నుంచే జిల్లా కేంద్రాలతో పాటు పల్లెల్లో పలు దేవాలయాల్లో శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా జనసంద్రంగా మారాయి. సీతారాముని కళ్యాణం సందర్భంగా ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున ప్రజలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ



ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి సీతరామ లక్ష్మణుల ఆంజనేయ ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి గ్రామ పురోహితులు సూర్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. సీతారాముల కళ్యాణం లో గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సీతారాముల కల్యాన్ని ఉత్సవాన్ని వీక్షించారు. అనంతరం భక్తులకు పులిహోర తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# కళ్యాణం కమనీయమం కొందుర్గు లో వైభవంగా శ్రీ రామనవమి వేడుకలు

**క్రైమ్ మిర్రర్ :** కొందుర్గు శ్రీరామ నవమి సందర్భంగా మండల కేంద్రం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో సీతా రాముల కళ్యాణ మహెూత్సవ ఆదివారం ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకలో మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ దంపతులు కుటుంబ సమేతంగా కళ్యానోత్సవంలో పాల్గొన్నారు, మరియు భారీగా ఆలయానికి తరలివచ్చిన భక్తులు ఆలయానికి చేరుకొని ఆలయ ప్రాంగణంలో మంత్రోచ్చారణాల మధ్య ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యానోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల కళ్యాణం ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారుఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ గ్రామ మాజీ సర్పంచ్ ఆదిలక్ష్మి యాదయ్య. కాంగ్రెస్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఎల్లమ్మ బండలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

- కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్న జిల్లా గణేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 06 (క్రైమ్ మిర్రర్) :** శీరామ నవమి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ, ఎన్టీఆర్ నగర్, ఆశానగర్ లో నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పాల్గొని కల్యాణ మహెూత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు, రామచంద్రుడికి ఎన్ని కష్టాలు ఎదురైనా ఏనాడూ ధర్మం వీడలేదని, అబద్ధం ఆడలేదని, ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయం అని అన్నారు. ఆ జానకీ వల్లభుడి ఆశీస్సులు మన అందరిపైన సదా ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారాముల కల్యాణ మహెూత్సవం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 06 (క్రైమ్ మిర్రర్) :** వాడ వాడల శ్రీ సీతా రాముల కళ్యాణ మహెూత్సవం కన్నుల పండుగ గా జరిగింది. ఆదివారం శ్రీ రామనవమిని పురస్కరించుకొని సూరారం డివిజన్ పరిధిలో ని పలు కాలనీ వాసుల ఆహ్వానం మేరకు కల్యాణ మహెూత్సవానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ మాజీ అధ్యక్షుడు కూన రాఘవేందర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్యుఐ నాయకులు గొల్ల జాన్ ముఖ్య అతిథులుగా హాజరై కళ్యాణ మహెూత్సవాన్ని తిలకించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమస్త మానవాళి సుఖసంతోషాలతో, అష్టశ్వర్యలతో తులతూగాలని, డివిజన్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలని కోరుకొని, అందరికి శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేష్ (బిల్లా), చిల్కా, దిలీప్, జగన్ రెడ్డి, చింటు, శరణ్, లక్ష్మా రెడ్డి, కిరణ్, ఉదయ్, దేవేందర్, భాను గౌడ్, కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన రాముల వారి కళ్యాణం

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్:** మహదేవ్పూర్ మండలంలోని బొమ్మపూర్ శ్రీ మందగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో



శ్రీరాముల కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కళ్యాణ మహెూత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుండి రాముల వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కళ్యాణ వేడుకను తిలకించరు, దాదాపు రెండు వేలకు పైగా భక్తులు స్వామి వారి కళ్యాణం లో పాల్గొని స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



- పాల్గొన్న కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** శ్రీరామనవమి సందర్భంగా మీర్పేట్ కార్పొరేషన్, బడంగ్పేట్ కార్పొరేషన్ లోని దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా బిక్షపతి చారి మాట్లాడుతూ మీర్పేట్ కార్పొరేషన్ ప్రజలందరికీ సీతారాముల అనుగ్రహం కలగాలని మీరు కోరుకున్న ఆశయాలను నెరవేరాలని ప్రతి పనిలో మీకు విజయం చెందాలని, స్వామి వారి కృప అందరిపైనా ఉంటుందని తెలియజేశారు.

# బడంగ్పేట్ లో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్పేట్ గ్రామంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో నూతన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డిచేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మంత్రులు, ఎమ్మెల్యేల వ్యాఖ్యలు అర్ధ రహితం

- సన్న బియ్యం ముమ్మాటికి కేంద్రానివే
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.



పెగడపెల్లి:రోజు రోజుకు బిజెపి బలపడుతుంటే జీర్ణించుకోలేక ఆరు గ్యారంటీల అమలులో విఫలం అయి అసహనానికి గురై కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. పెగడపల్లిలో విలేకరుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ గత అయిదు సంవత్సరాలనుండి పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అయిదు కిలోల బియ్యం ఉచితంగా పంపిణి చేస్తుందని ప్రతి రేషన్ షాప్ లో ప్రధానమంత్రి ఫోటో పెట్టాలని బిజెపి సూచిస్తే నిజం పేద ప్రజలకు తెలిస్తే ఎక్కడ ఓట్లు కోల్పోతామోనని కాంగ్రెస్ నాయకులు భయపడి తెలంగాణా నుండి కేంద్రానికి పన్నుల రూపంలో ఆదాయం సమకూరుతుందని అలాంటప్పుడు ముఖ్యమంత్రి ఫోటో పెట్టాలనడం విడ్డురంగా నిజం మాట్లాడితే కాంగ్రెస్ నాయకులకు ఎక్కడో కాలుతుందని ఎద్దేవాచేశారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుండి పన్నుల రూపంలో ఆదాయం వస్తే దేశంలోని రక్షణ, రైల్వేస్,జాతీయ రహదారుల నిర్మాణం మొదలగునవి కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉండే రంగాలకు ఖర్చుపెట్టగా మిగిలిన అదాయాన్ని తిరిగి రాష్ట్రాలకే ఖర్చు చేస్తుందనే విషయం కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు తెలుసుకోవాలని అన్నారు. భారతదేశంలో ఫెడరల్ ప్రభుత్వం ఉందని దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఏ పార్టీలు అధికారంలో ఉంటే ఆప్రభుత్వం ద్వారానే అన్ని పథకాలు అమలు చేయబడుతాయి అంతేకాని రేషన్ కార్డులపై రేషన్ దుకాణాల దగ్గర ప్రధాని ఫోటో పెట్టాలనగానే రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా కార్యక్రమాలు చేసుకోవాలనడం సిగ్గుచేటన్నారు. తెలంగాణా ప్రభుత్వానికి డెబ్బై శాతానికి పైగా ఆదాయం ఒక్క హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుండే వస్తుందని అలాంటప్పుడు వెనుకబడిన జిల్లాలు అయినా ఆదిలాబాద్, ఆసిఫాబాద్ కు నిధులు మంజూరు చేయకూడదా అని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదారి పట్టించడానికే తెలంగాణా రాష్ట్రము చెల్లించే పన్నులతోనే కేంద్ర ప్రభుత్వం నడుస్తుందని అవాకులు చావాకులు మాట్లాడుతున్నారని రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసిన వడ్లకు డబ్బులు కేంద్ర ప్రభుత్వం చెల్లించినప్పుడు బియ్యం కేంద్ర ప్రభుత్వానికి చెందినవి కావా అని ప్రశ్నించారు. పేద ప్రజలకు ఇస్తున్న సన్న బియ్యం అరుకిలోలలో ఒక్క కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తూ ఉప్పేసి పొత్తుకలిసినట్టుందని విమర్శించారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి మండల నాయకులు తోడేటి గట్టయ్య,కాశెట్టి రాజు, జక్కుల హరీష్, కూన సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

- ప్రపంచంలో అతిపెద్ద పార్టీ బిజెపి
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎందరో కార్యకర్తల, నాయకుల బలిదాన పునాదులపై బిజెపి పార్టీ నిర్మితమైందని,ఏకాత్మ మానవతావాదం అంత్యోదయ అలాంబనగా, క్రమశిక్షణ, ఆకుంటిత దీక్ష, అంకిత భావానికి ప్రతిరూపమై, దేశాభివృద్ధి యజ్ఞంలో నిరంతరాయంగా నిమగ్నమై, ప్రపంచంలో బిజెపి పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ అన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం జరిపిస్తున్న నంచర్ల, నామపూర్, ఎల్లాపూర్, రామభద్రునిపల్లె, అయితిపెల్లి తదితర గ్రామాల్లో బిజెపి ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వాహకులను సన్మానించారు. ఈకార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి,సంకిటి రవీందర్ రెడ్డి,మండల నాయకులు పెంట నరేందర్,కొత్తూరి బాబు,సాయిల్ల తిరుపతి, మంద భీమయ్య, పల్లె లింగారెడ్డి, పల్లె ముకుంద రెడ్డి, గంగాధర శ్రీనివాస్, మధుకర్ రెడ్డి, సోమిరెడ్డి తిరుమల్ రెడ్డి, ఎద్దు భూమయ్య,మారుకొండ రాజయ్య,జక్కుల హరీష్, కూన సాగర్,తడగొండ అంజి, పెద్ది బీరయ్య. కూన కుమార్,చేపూరి సురేష్, శ్రీరామ్,తదితరులు పాల్గొన్నారు.

# బాలాపూర్ లో వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** శ్రీరామ నవమి సందర్భంగా బాలాపూర్ గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవాలయం, బాలాపూర్ దేవతలగుట్ట హనుమాన్ దేవాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో టీపీసీసీ కార్యాదర్శి యేల్మేటి అమరేందర్ రెడ్డి, ఆలయాధ్యక్షులు సమరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాళేం నిరంజన్ రెడ్డి, అథాపురం శ్రీనివాస్ రెడ్డి, రామస్వామి అంజనేయులు, రాజేష్ ఠాకూర్, తిరందాస్ శ్రీనివాస్ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





**(బాలాపూర్ క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ కార్పొరేషన్ లోని నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమల నగర్ కాలనీలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది

# వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** రెండవ భద్రాదిగా పేరుగాంచిన మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలకు ఫట్టు వస్త్రములు అలంకరింపజేసి శాస్త్రోక్తంగా మాంగల్య దారణ తంతును ఘనంగా నిర్వహించారు. ఈనాటి కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండేలా చూడాలని కోరుకున్నారు. కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి చుట్టుపక్కల గ్రామాలతో పాటు వివిధ మండలాల నుండి భక్తులు అధికంగా హాజరయ్యారు. మహిళలు పెద్ద ఎత్తున ఈ కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గోరుగంటి రామచంద్రరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు దరిపల్లి వీరన్న, అనంతుల శ్రీను కనకటి పల్ల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు మన్నెం దశరథ, కనకటి నగేష్, గునగంటి వెంకన్న ,మండల ప్రధాన కార్యదర్శి ఇరుగు కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాస శంకర్, నాయకులు వేల్పుల వెంకటమల్లు, ఉదయ్, రఘు , కిరణ్, దరిపెల్లి వెంకన్న, శ్రీధర్,మన్నెం నరేష్,మహేష్, పరమేష్, కాట్ల నగేష్, యమగాని రమేష్,దేవాలయ కమిటీ మెంబర్లు కాసం ప్రసాద్, వేల్పుల కొమరామల్లు, మెంచు వెంకన్న, ఆగిరెడ్డి, కొమ్ము రవి పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులర్పించిన డాక్టర్ బాబు జగ్జీవన్ సంఘం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో బాలాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద స్వాతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ సాకారమైన వేళ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తొలి దశ ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా అప్పట్లో భరత్ భూషణ్ ఐఆర్టిసి రిటైర్డ్ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రాగడి సత్యం మాదిగ, మద్దిలేటి మాదిగ, శంకర్రావు మాదిగ, నరసింహ మాదిగ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ తొలిదశ ఉద్యమకారులు కొప్పుల రాజు మాదిగ, ఎర్ర జగన్ మాదిగ, బాల్ నింగన్ జంగయ్య మాదిగ, ఎర్ర అశోక్ కుమార్ మాదిగ, బైండ్ల సురేష్ మాదిగ, తిమ్మని గిరష్ మాదిగ, నీరుడి శ్రీరాములు మాదిగ, గడ్డం రవి మాదిగ, జొన్నాడ మహేందర్ మాదిగ, కుర్రె చంద్ర శేఖర్ మాదిగ, ఎర్ర శ్రీరాములు మాదిగ, తిమ్మని రాజ్ కుమార్ మాదిగ, ఎర్ర మహేందర్ మాదిగ, జొన్నాడ శ్యామ్ రావు మాదిగ, పగడాల ఉమేష్ మాదిగ, మొద్దు దాస్ మాదిగ, ఇబ్రం యాదగిరి మాదిగ, కొప్పుల అశోక్ మాదిగ, క్యారాగారి యాదగిరి మాదిగ, మరాఠి నర్సింగరావు మాదిగ, బొర్రా రాందాస్ మాదిగ, జీవన్ మాదిగ, కొప్పుల అశోక్ మాదిగ, దోమలపల్లి జగన్ మాదిగ, బైగల్ల నర్సింగ్ మాదిగరావు లకు సన్మానం చేయడం జరిగింది.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్**



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డులో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కల్పన మాట్లాడుతూ... భారతరత్న పద్మ విభూషణ్ భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ అద్వానీ లచే 1980 ఏప్రిల్ 6 న భారతీయ జనతా పార్టీ స్థాపించబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, ఓబీసీ మోర్చా యాదాద్రి జిల్లా కార్యదర్శి దాసోజు భిక్షమాచారి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఊడుగు వెంకటేశం, కట్ట కృష్ణ, కాసుల వెంకటేష్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య యాదవ్, బండారు మహేందర్ రెడ్డి, బుడ్డ సురేష్, బాతరాజు సంజీవ, బూత్ అధ్యక్షులు సత్తిరెడ్డి , ఇటకాల దామోదర్ రెడ్డి, అన్నమోని రాజేష్, మార్గం స్వామి, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నంచర్ల శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవం



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** సుందర మూర్తి, సుగుణాభిరాముడు, ఆదర్శప్రాయుడు, అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం, నంచర్ల గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం అశేష జనవాహిని మధ్య వేదమంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు దుర్మరణం చెందాడు ఈ ఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామ శివారులలో శనివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెలిమినేడు గ్రామానికి చెందిన సుర్కంటి ప్రతాప్ రెడ్డి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు సొంత పనిమీద రోడ్డుపైకి వచ్చి ప్రతాప్ రెడ్డి శనివారం రాత్రి బైక్ పై గుండ్రంపల్లి గ్రామం వైపు వెళ్తున్నాడు ఈ క్రమంలో గుండ్రంపల్లి గ్రామ శివారులోని శ్రీపతి ల్యాబ్ సమీపంలో విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై యూటర్న్ తీసుకుంటుండగా గుర్తు తెలియని వాహనం వచ్చి బైకులు ఢీకొట్టింది ఈ ప్రమాదంలో ప్రతాప్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు ఈ ప్రమాదంతో కొద్దిసేపు జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది స్థానికులు సమాచారం మేరకు వెంటనే హైవే పెట్రోల్ సిబ్బంది పోలీసు ఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## మృతురాలి కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం అందజేత



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి,మాడుగులపల్లి:** అనారోగ్యంతో మృతి చెందిన మృతురాలి కుటుంబానికి బిజెపి నాయకులు ఉయ్యాల నరసింహ గౌడ్ ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.. పూర్తి వివరాల్లోకి వెళితే.. నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పరిధిలోని కనేకల్ గ్రామానికి చెందిన గంటకపు నిరోష ఆరోగ్య పరిస్థితి బాగుండకపోవడంతో కొన్ని రోజుల క్రితం నల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. అయితే శుక్రవారం ఆరోగ్య పరిస్థితి విషమించి ఆమె మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మండల బిజెపి యువ నాయకులు ఉయ్యాల నరసింహ గౌడ్ మృతురాలి స్వగృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.. ఆయన వెంట మామిడి వెంకన్న, గోగుల బిక్షం, గంటకపు జానయ్య, తదితరులు పాల్గొన్నారు..

## వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** శ్రీరామనవమి వేడుకలు మీర్పేట్ కార్పొరేషన్ లో ఆదివారం నాడు ఘనంగా జరిగాయి అందంగా అలంకరించిన దేవాలయంలో పందిళ్ళు వేసి సీతారాముల కల్యాణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ తిరుమల నగర్ కాలనీ హరి హర క్షేత్రంలో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన సీతరామ కళ్యాణంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత అనిల్ యాదవ్ దంపతులు మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు.